# చందమామ కథలు



దార్ల బుజ్జిబాబు

# 1. రెండు దారులు

అది తంజావూరు ప్రాంతం. అక్కడ ఇద్దరు వర్తకులు ఉండేవారు. వారు మంచి నేతగాళ్ళు. తాము నేసిన రక రకాల వస్త్రాలను మూట కట్టుకుని సుదీర్ఘ ప్రాంతాలలో విక్రయించేవారు. వారిలో ఒకడు అత్యాశపరుడు. తక్కువ కాలంలోనే ఎక్కువ కూడబెట్టాలనే ఆశ ఉండేది. నాసిరకం దారంతో వస్త్రాలు నేసి, పైపై రంగులు పూసి, నాణ్యమైనవిగా కనిపించే విధంగా మెరుగులు దిద్దేవాడు. రెండోవాడు మాత్రం అలాంటి జిమ్మిక్కులేవి చేయకుండా నాణ్యమైన దారంతో నేసి నమ్మకమే పెట్టుబడిగా అమ్మేవాడు. దీంతో అత్యాశపరుడు అధికంగా, రెండోవాడు ఓ మోస్తరుగా సంపాదిస్తున్నారు.

ఓ రోజున మూటలు కట్టుకుని ఇద్దరూ బయలుదేరారు. చెన్నాపట్నంలో నేతగాళ్ళు ఉండేవారు కాదు. ఆ ప్రాంతంలో నేత వస్త్రాలకు మంచి గిరాకీ ఉండేది. అయితే అది వారికి కొత్త ప్రాంతం. గ్రామాలలోకి దారి సక్రమంగా ఉండేది కాదు. అయినా వారు ధైర్యం చేశారు. ఆ కొత్త ప్రాంతంలో తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలనేది వారి కోరిక. ఎలాగైతేనేం చెన్నాపట్నం చేరుకున్నారు. ఓ సత్రంలో రాత్రి బస చేశారు. తెల్లారి సమీపంలోని పెద్ద పట్టణం చంగీస్కాన్ పేటకు చేరుకొని వస్త్రాలు అమ్మాలనుకున్నారు. అయితే ఆ ఊరికి ఎలా వెళ్ళాలో వారికి తెలియదు. సత్రంలో తమతో పాటు బస చేసిన ఓ బాటసారిని అడిగారు. ఆయన ఆ ప్రాంతానికి చిరపరిచితుడు. అంతా వివరంగా చెప్పాడు. అక్కడకు వెళ్ళాలంటే రెండు దారులు ఉన్నాయన్నాడు. ఒకటి బాగా దగ్గర మార్గమని, రెండోది మెలికలు మెలికలు తిరిగి కొండ ఎక్కి దిగి వెళ్ళాలని చెప్పాడు. అయితే దగ్గర మార్గం చాలా ఇరుకుగా, తికమకగా ఉంటుందన్నాడు. రెండోదైన దూరపు మార్గం మాత్రం విశాలంగా ఉంటుందని వివరించాడు.

ఇద్దరూ ఆలోచనలో పడ్డారు. ఏ దారిలో వెళితే ప్రయోజనకరంగా ఉంటుందో, వారికి తోచిన విధంగా వారు ఆలోచించారు. ఇరుకు మార్గంలో వెళ్ళి, తర్వగా ఊరు చేరి రెండోవాడు రాకముందే వస్త్రాలన్నీ అమ్మాలని వక్ర మార్గంలో ఆలోచించాడు అత్యాశపరుడైన మొదటి వర్తకుడు. ఎలాంటి కష్టనష్టాలు పడకుండా విశాలమైన దారిలోనే వెళ్ళాలని తలచాడు రెండోవాడు.

# 7. తాతయ్య థ్యాంక్స్

అది వేసవి కాలం. పదవ తరగతి పరీక్షలు రాసి ఇంటి వద్ద ఉంటున్నాను. కంప్యూటర్ క్లాసుకు వెళ్ళమని నాన్న, స్పోకెన్ ఇంగ్లీషు క్లాసుకు వెళ్ళమని అమ్మ సతాయిస్తున్నారు. వాటికి వెళ్ళడం నాకు ఇష్టం లేదు. మాది పల్లెటూరు. ఏడవ తరగతి వరకు మా ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చదివాను. స్వేచ్ఛగా, హాయిగా సాగింది నా చదువు. మా మాస్టార్లు ఎంతో స్నేహంగా ఉండేవారు. అర్థమయ్యేటట్టు చెప్పేవారు. సాయంత్రం బడి వదిలిపెట్టాక ఒక అరగంట విశ్రాంతి ఇచ్చి, ఆ రోజు పాఠాలు చక్కగా చదివించేవారు. దాంతో నాకు చదువు బాగానే వంటపడుతుంది. క్లాసులో మంచి మార్కులతోనే ఉండేవాడిని. ఒకరోజు మా నాన్న తన మిత్రునితో కలసి పట్నం వెళుతున్నపుడు మా మాస్టారు కలిశారు. మీ వాడు బాగానే చదువుతాడు. కానీ మీరు శ్రద్ధ తీసుకోవాలి. వాడు మంచి తెలివి గలవాడు అన్నాడు. మా నాన్న "శ్రద్ధ తీసుకోవడం ఎలా?" పక్కనే ఉన్న మిత్రుడిని అడిగాడు. "మనం ఎంత శ్రద్ధ తీసుకున్నా వారంతే. హాస్టల్లో పడేస్తే వారే చూసుకుంటారు " అన్నాడు మిత్రుడు. అంతే ఇంటికి వచ్చాక పట్నంలోని ఒక పెద్ద స్కూల్లో ఎనిమిదవ తరగతిలో చేర్చాడు. నా కష్టాలు మొదలయ్యాయి. కొత్త స్కూలు, కొత్త స్నేహాలు, కొత్త టీచర్లు, కొత్త వాతావరణం. టీచర్లు చెప్పేవి అర్థమయ్యేవి కావు. అక్కడ చదివే వారంతా నా కన్నా బాగా స్పీడ్‌గా ఉన్నారు. అందిస్తే అల్లుకుపోతున్నారు. మా ఊరి స్కూలులో నేనెలా ఉండే వాడినో ఇప్పుడు నా తోటి వారు అలా ఉంటున్నారు. వారితో పోటీ పడలేక నేను చదువులో వెనుకబడ్డాను. అసలు అక్కడ ఇమడలేక పోయాను. ఇంటికి పారిపోయి వచ్చాను. అమ్మ అగ్గిమీద గుగ్గిలం అయింది. నాన్న ఎన్నో మాటలు అన్నారు. వేల రూపాయలు ఫీజు కట్టామన్నారు. అవన్నీ వృధా అవుతాయి. ఎలాగైనా చదువు అని తిరిగి హాస్టల్‌కు పంపారు. పంజరంలో పక్షిలా అయింది నా పరిస్థితి. ఎలాగోలా ఎనిమిదవ తరగతి చదివాను. ప్రోగ్రెస్ కార్డుతో వేసవి సెలవులకు ఇంటికి వచ్చాను. నా అదృష్టం ఏమిటంటే నాకు వచ్చిన మార్కులు వేయకుండా అన్నీ 90కి పైగానే వేసారు. ఆ కార్డులో. అమ్మ, నాన్న చూసారు. నన్ను మెచ్చుకున్నారు. సెలవుల్లో మా ఊరి బడి పిల్లలతో పోల్చుకున్నాను. వారు చదువులోనే కాదు క్రీడలలో కూడా నా కన్నా మెరుగ్గా ఉన్నారు. వారు చాలా సంతోషంగా ఉన్నారు. ప్రతి

# 13. ముత్యాలమ్మ మహోత్మ్యం

మా ఊర్లో ముత్యాలమ్మ తిరుణాలను ఘనంగా చేస్తారు. ఊరికి మైలు దూరంలో ముత్యాలమ్మ తల్లి గుడి ఉంది. కోరిన కోర్కెలు తీర్చే కామధేనువు ఆమె. ఎలాంటి ఆపద రాకుండా గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుతుంటుంది. కలరా, మసూచి వంటి అంటు వ్యాధులు వ్యాపించి ఊర్లకు ఊర్లు ఊడ్చుకు పోయిన రోజుల్లో కూడా మాతల్లి మహోత్మ్యం వల్ల మా తాతలు, ముత్తాతలు క్షేమంగా ఉన్నారు. ఊరి పొలిమేరలో ఉన్న ఈ దేవత చాలా సత్తెంగల తల్లి. పిలిస్తే పలికే దేవత.

మా ముత్తాతల కాలంలో ఓ సంఘటన జరిగింది. ఒకాయన పొలం వెళ్లాడు. బాగా ఎండగా ఉండటంతో గుడి వద్దకు వచ్చాడు. గుడి ముందు ఉన్న చెట్టు కింద కూర్చున్నాడు. ఆయనకు చుట్ట తాగే అలవాటు ఉండేది. ఆయన వద్ద చెకుముకి రాయి లేదు. ఆయనకేమో చుట్ట తాగే యావ ఎక్కువ. చుట్టను నోట్లో పెట్టుకున్నాడు. ఎవరైనా అటువస్తే నిప్పు అడగాలనుకున్నాడు. ఎంత సేపైనా ఎవరూ రాలేదు. ఇక కుతి ఆపుకోలేక పోయాడు. “తల్లీ! ముత్యాలు నిప్పు ఇవ్వవా?” అని అడిగాడు. వెంటనే నిప్పుకొరివితో దేవత ప్రత్యక్షమైంది. అంతటి శక్తి గలది ఆ దేవత. అందుకే ఏటేటా క్రమం తప్పక భారీగా ఉత్సవం జరుపుతారు. ఎళ్ళకు ఏళ్లు దొర్లి పోతున్నా ఆమె ఉత్సవం ఏటేటా యేడుకు మించి యేడు జరుపుకుంటూ వస్తున్నారు.

ఆ యేడు కూడా ఉత్సవానికి ఊరి జనం సిద్దమయ్యారు. చందాలు పోగు చేశారు. భారీగా ప్రభలు కట్టారు. రంగు రంగుల కరెంటు దీపాలతో గుడిని అలంకరించారు. మొక్కుబళ్ళు ఉన్నవారు ముందు రోజు నుండే మొక్కులు చెల్లిస్తున్నారు. అమ్మ వారికి బలి ఇవ్వడానికి కోళ్ళు మేకలను సిద్ధం చేస్తున్నారు. పొంగళ్ళు పొంగిస్తున్నారు. ఊరేగింపుకు శిడిమాను అలంకరించారు. ఊరిమీద వదిలిన బలిసిన దున్నను తెచ్చారు. మాతంగి కన్య నాట్యం మొదలైంది. శిడిమాను ముందుకు లాగారు. బలిసిన దున్న మెడను ఊరి ఎట్టోడు ఒక్క వేటుతో నరికాడు. తల వెళ్ళి  దేవత కాళ్ళముందు పడింది. ఇక దానితో పాటు మేకల తలలు తెగ నరకటం మొదలు పెట్టారు. రక్తం ఏరులై పారుతుంది. గుడి ముందంతా ఎర్రని రక్తమే. జీవాల అరుపులే. మాతంగి కన్య నృత్యంతో ఉత్సవం ప్రారంభమైంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Chandamama+Kathalu

* * *